


# జీవితాంతం

కె. యెస్. రమా

వెన్నెల కురుస్తోంది. ఆకాశం నిర్మలంగా వు ది. చిమకులు పడుతున్నా యి. గాలి అప్పుడప్పుడూ ఆగి-బలంగా వీచి—మళ్ళీ నిశ్శబ్దంగా — చెట్లకొమ్మల రాపిళ్ళు - రాలుతున్న ఆకుల చప్పుళ్ళు—

నిన్నటి నేడు రేపై ప్రవహిస్తే — యీ రాత్రి అలిసిన నిద్రకళ్ళతో యెన్ని దూరాలు చూస్తావ్-వెన్నెలో పొడిచేది ప్రేమ కాదు. నీకు లొంగేదీ, నువ్వు లొంగేదీ ప్రేమ కాదు- యెర్రటి ఆ వాజూకు పెదిమలు మోనం చెం వు—చెయ్యవు-

ఎందుకని—ఆశ్చర్యం, ప్రశ్న, అన్వేషణ, ఆలో చన, తృష్ణ, ఆవేదన అన్నీ అంతంకాని వా ల్లా అస్తిత్వాన్ని తినేస్తూ - యేర్పడుతున శూన్యంలో నేను పోగొట్టుకున్నవన్నీ అట చు-యేవిటని అడక్క—వెతుకుతున్న వీ- అడ క-యీ వెలుగుచార వెంబడే వికృత మై నీడ వెక్కిరిస్తూ వొదలక వెన్నాడుతూ వొ న్నా- యేం తెలియనివానిమల్లే యింకా యె తకాలమని నటించను-

తెల్లటి గజ్జికుక్కపిల్లలా చంద్రుడు-బలిసిన మబ్బు పాదాలు నాకుతూ-ఆకాశం తెల్లగా మెరుస్తో ఆశ్చర్యంగా-

సుచీ! నిన్ను చూసినందుకీ బాధ—మూడ నందుకీ బాధ-నన్నేం చేసుకోవాలో తెలీక- అప టికి అర్థాలుతెలీక వృత్త శబ్దాల్లో-భావాలు తెలీక, భాష రాక-అవును-వొక తుఫాను ప్ర బోధించే దాకా-వొక అగ్ని జ్వలించి నిలువునా దహించేదాకా-

శూన్యం అంచులమీద మంచుని యింకా

యెక్కడికి-'జొనాథన్ లివింగ్‌స్టన్ సీగల్'లా-యీ పక్షి యీ రాత్రి యెక్కడికి అంతయెత్తులో దేన్ని తప్పిపోయి దేన్ని వెతుకుతూ-'హెవెన్ యీజ్ బీయింగ్ పెర్‌ఫెక్ట్'-దేన్లో యెందుకు-దూకటానికని యెవరికీ చెప్పను-వొక్కగంతులో దాట టానికని చూస్తున్నానని యెవరికీ-చెప్పను సుచీ-మై డియర్ డార్లింగ్ డెవిల్-మై వాకింగ్ పొయిట్రీ-నువ్వే నా నరకం నువ్వే నా స్వర్గం-నీలోనే అన్నీ-అర్జునుడు తలవంచాడు-కృష్ణుని పెదిమలు కదిలాయి-రథంతో సహా కృష్ణుడు మాయమై-వొక్కడే మిగిలి - వొంటరితనం ముట్టడి-ఆలోచనల ముట్టడి-ప్రశ్నల ముట్టడి-ప్రేమల అనురాగాల బాంధవ్యాల ముట్టడి - జ్ఞానం కార్చిచ్చులా చుట్టుముట్టి-అబ్బా-తట్టుకోవటం కష్టం-సందిగ్ధంలో సర్వం దగ్ధం-నీ పెదవికింది చిన్ని మచ్చను పెట్టుకోవాలనే కోరికనుండి చూపు మరల్చుకోవటం యెంత కష్టం-శాంతికోసం సమరం-సమరంకోసం- యీ అనంత బాధావాక్యంలో సెమికోలన్ నవ్వు-స్మశానం పువ్వు.

మత్తుగా రగిలే మంచు స్వప్నాల మాదకతలో ఆకుల రెప్పలు బరువుగా కదులుతున్నాయి. వెన్నెల శూన్యంలో పరచుకొంటూ భూమిలో వేళ్ళు సంచరిస్తుంటే యూకలిప్టస్ చెట్లు పొడుగ్గా ఆశ్చర్యంలా యెదిగి- అనుమానంగా తలలూపుతూ—

ఆమె నా ముందు చివరిసారిగా కాఫీ కప్పుతో- విషాద మధుర స్వరంతో మాట్లాడుతూ- స్వచ్ఛంగా సహజంగా- ఆమె కళ్ళతో ఆకాశంలాంటి దిగులు- సముద్రంలాంటి దిగులు-మబ్బు తునకలా అలలనురగలా సన్నటి పెదవులపై తెల్లటినవ్వు- అందరిలోనూ లేని యెందరిలోనో వెతికిన సకల మానవ హృదయాంతర్య ఆర్తి జ్యోతి - పల్చటి వెలుగులో లయగా చెంచాని తిప్పుతున్న నాజూకైన అందమైన వేళ్ళ పాలూ చెక్కెరా-డికాక్షనూ వడివడిగా సుడిగా తిరుగుతూ కలుస్తూ-డిస్‌హార్మొనీ ఎక్కడో అపశ్రుతి-చెల్లా చెదరైన హోరవు పూసల్లా చుక్కలు-చుక్కలు.

రవీ-రవీ- యెక్కడికైనా సరే- యెన్ని సిగరెట్ల దూరం అని అడిగే వాడివి-యిప్పుడు యీకిటికీని మూసినకిటికీని చూసియేమంటావ్-యెన్ని పెగ్గుల కాలం కరిగించిగ్లాసుల్లోకడిగిపారబోసేశాం యీ కిటికీనుంచి నీతో-నడిచివొస్తూ కొండపాదం వొద్ద నేను ఆగిపోయినప్పుడు పాంటు జేబుల్లోంచి రెండు చేతులనీ బయట పెట్టి ఆ చలిలో నీ పెదిమల మధ్య సిగిరెట్టు వెచ్చటి అగ్గిపుల్ల వెలుగులో వెలిగించినపుడు, నీ కళ్ళలోకి చూసి వులిక్కిపడ్డాను - నువ్వు నిశ్శబ్దాన్ని వొదిలి వెళ్ళిపోయావు-తిరిగి వొస్తుంటే గడ్డి మీద తలెత్తిపువ్వులు-గొలుసులతో మోదుతున్నట్టు గాలి-మెరుపుల కొరడాలు "ఫియర్ యీజ్ డెత్. నేనూ, మృత్యువులాంటి అకర్మణ్యతా వొక్కగదిలో మంచంపై అప్పుడు కూడా నా లోకి చూసుకోలేదు. యెంత దుమ్ము కొట్టుకుపోయినావో- మురికి వోడుతూ వికృతంగా అయినావో - తుఫాను మెరుపు వెల్లువ - వొచ్చి గదితోబాటు లుంగచుట్టి విసిరివేసినప్పుడు అప్పుడు- అప్పుడు మాత్రమే నిజంగా నేనే నిజంగా కంఠం మీద వేళ్లు బిగించి నిజంగా నే—

యింకా చిట్లని యెపుడైనా చిట్లే బుడగలు ప్రృతక శక్తుల వూహలో ఆత్మ హననంలో శూన్యమై అర్థ రాహిత్యంలో బుడగలు-రంగులుగా, రకరకాలుగా తేలిపోతూ శూన్య అగాధంలోకి....

ఆకాశంమళ్ళీ మసిపూసుకొని వున్మత్తంగా, సాగుబోతు ఆకాశం జీవితంలా రంగు లద్దుకుంటూ రూపాలు దిద్దుకుంటూ-

యెందుకూ- యెందుకేవిటి- చరిత్ర పిస్తోలులో యిరుక్కుపోయిన తుపాకిగుండు అస్తిత్వం- విప్లవం వర్ధిల్లాలి యెప్పుడు పేలుతుంది, వూపిరాడక స్వేచ్ఛలా నొక్కేస్తున్న యీ నువు- యీ ఘర్షణ- యాతన- యెప్పుడు ప్రారంభమైంది. యెందుకు ప్రారంభమైంది యీ నా అనంత అర్థరహిత యాత్ర- యెందుకు నా నా నిమిత్తం లేకుండా ప్రారంభమయ్యసింది కాబట్టి నాపూచీ యేంలేదు-నానించి కొనసాగుతోంది కాబట్టి నేను బాధ్యుణ్ణా- కీ బురద నాచునిండిన అనుమానపు మురికి గుంట - డామ్‌ది హిస్టరీ డేమ్‌ది మేన్‌కైన్డ్ డామ్నది కైన్డ్‌లేస్ నేచర్-

యెందుకూ యిన్ని భ్రమలు- మాయలు- ఆకర్షణలు- అద్భుతాలు వొక్క క్షణంలో రెండు రగిల్చి శూన్యాల్ని మిగిల్చి- కాని గొంతుపైన నొక్కుతున్న వేళ్ళు నిలిచి పోతాయి వొణికిపోతూ-మధురంగా దూరంగా నాగొంచే పిలుపులా పొరబడ్డానా-డెస్టిమోనా నవ్వుకు- అమాయకంగా- స్వచ్ఛంగా- యేమెరుగనట్లు- మళ్ళీ అవే కళ్ళతో యింతగాఢంగా ప్రేమించానా- అందుకేనా నాలో యింత అసంతృప్తి, వేదనా ?

సరళంగా రేఖ జెట్ దూసుకుపోతోంది వేళ్ళడుతున్న నీలిసముద్రంలోగన్‌బోట్‌లాగా నా ఆలోచనలన్నీ కూడా అశుక్కుపోయి నాంతగిలి ముళ్ళుతగిలి రక్తంచిమ్మి సొమ్మసిల్లి అట్లాగే ఆ బురదతోనే అయోమయంగా తీగ....అల్లుకుని నిద్రెరుగని కళ్లకి తెలుసు రాత్రి ప్రయాణించిన లోతులు- నాకుతోడుగా శేల్ఫ్ మీద పరచుకున్న మేధోపేటికలకితెలుసు విశ్వంచి నిశ్శబ్దంగా-నిశ్శబ్దశూన్యంగాశూన్య మృదంగం చప్పుళ్ళ-అనాధ ఆత్మల వెక్కిళ్లు. నన్నని తెరలోంచి - నమ్మకద్రోహం - వెన్నులో మెత్తగా కత్తి - కోసే చూపులో దయ-ప్రేమించే కళ్ళలో క్రౌర్యం-దగాపడిన నిజాయితీ-తార్చబడిన విశ్వాసం-తాకట్టుబడిన వ్యక్తిత్వం-అవయవాలన్నీ వుబ్బిన మార్ఫియా యౌవనం-ఆకలికి అమ్ముడుపోయిన బాల్యం నుంచీ పేవ్‌మెంట్‌పై జాలిని అడుక్కుతింటున్న శవం-వురికొయ్యపై చీకటిని ధిక్కరిస్తున్న యెర్రటి నాలుకతో శవం-నాగరికతను వెక్కిరిస్తున్న శవం-జలగల్లాగా రక్తాన్ని పీల్చి-పేరసైట్స్-క్రీచర్స్-బాస్టర్డ్స్ - ఆల్ రోడ్స్ లీడ్స్ టు మనీ - తెర చిరగదు - చిరక్కూడదు-అమ్మో-అది లేకపోతే కంఠంమీద బిగిస్తున్న వేళ్ళు-వూపిరాడదు-వూపిరాడదు.

బతుకే వో శిక్ష అయితే-చస్తున్నప్పుడు యిందరా - క్రూరులు - మోసగాళ్ళు - ఆత్మద్రోహులు - వొక బోనూ - కొన్ని యెర్రటోపీలూ మర్యాదల అంతస్తుల ప్రజాసేవకుల మంచివాళ్ళ వుత్తముల వుదారుల దైవభక్తుల పెద్ద గుంపులోంచి కొన్ని దయగా నడిచివొచ్చి సాక్ష్యం చెప్పి శిక్ష వేయించి-జరిమానా-నా డొక్కు గోడ గడియారం-నాన్న వాచీ-సుచీ యిచ్చిన వుంగరం-అమ్మ - సుచీ వుంగరానికి ఖరీదు కట్టే షరాబు లేడోయ్ అనుకునే వాణ్ణల్లా దాని ఖరీదు చూసి ఆశ్చర పోయి-డబ్బు లెక్కపెట్టినట్టు నటించి - శూన్యంగా నడిచి చెల్లించి-శూన్యంగా నడిచి గదిలోకి మళ్ళీ-నిర్జీవమైన గదిలోకి - శూన్యంగా వెళ్ళి శూన్యంలోకి-వొంటరిగా యిట్లా యిరుక్కున్నానేమిటి-అవును-మరి జీవితమంటే సగం చావూ సగం బ్రతుకూ-సగం నిద్రా సగం మెలకువా-సగం కలా సగం వాస్తవం-కానీ కూడదు-అట్లా కానే కూడదు.

యితర్ల కళ్ళలో నిన్ను చూసుకునే నువ్వు-యితర్ల నీ పట్ల ప్రవర్తనలో ,ఆలోచనలో నిన్ను కొలుచుకునే నువ్వు, నిరూపించుకునే నువ్వు-నువ్వు నువ్వుకాదు - నువ్వుకాని నువ్వు తప్ప నువ్వు మిథ్య - నిన్న గడిచింది - సరే - యివ్వాళ సమయం తెలీటం లేదు - యెంత హాయిగా వుంది-గదిలో కాలం పారిపోయింది-తలుపులు మూసిన చీకటి - గదిలో వెల్తురు బొట్లు బొట్లుగా కిటికీ కన్నుల చివర్లనుంచి-చప్పుడు కాకుండా కానిచ్చాలి. నిశ్శబ్దంగా-చీకటిగా వూపిరాడకుండా-వేళ్ళునొక్కుతూ- వూపిరి - వూపిరి - గాలి పిడికిళ్ళతో బాదినట్టు కిటికీ తలుపులు అమాంతం తెరచుకొని-వెల్తురు క్రూర మృగంలా దూకిన వెల్తురు-కంఠంమీద వేళ్ళు జారిపోతూ-కళ్ళు మూతలు బడుతూ-డెస్టిమోనా కళ్ళు-నవ్వుతూ అమాయకంగా స్వచ్ఛంగా అందంగా-అనవసరంగా అనుమానించానా-వులిక్కిపడుతూ-కాదు-వెలుతురు భ్రమ కాదుకాదు-కానీకూడదు....రానీ కూడదు....

[నిశ్శబ్ద అతివేదనాయోగి కవి 'బైరాగి' స్మృతికి—రచయిత]